# ఇండియన్ ఎకానమీ

## ఆర్థిక సర్వే - 2017-18

**2017-18 ఆర్థిక సర్వేను ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ 2018, జనవరి 29న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. భారత ఆర్థిక మంత్రిత్వ శాఖలో భాగమైన ఆర్థిక వ్యవహారాల విభాగం ముఖ్య ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ నేతృత్వంలో దీన్ని రూపొందించారు. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ అమలు ప్రభావాలను అధిగమించి వచ్చే ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థికవృద్ధి 7-7.5 శాతం నమోదు కావచ్చని అంచనా.**

వృద్ధి అంచనాలు బాగున్నప్పటికీ భవిష్యత్తులో కొన్ని సవాళ్లు ఎదురుకావచ్చని ఆర్థిక సర్వే హెచ్చరించింది. ముఖ్యంగా అంతర్జాతీయ విపణిలో పెరుగుతున్న ముడి చమురు ధరలు సవాలుగా పరిణమించవచ్చని సర్వే చెబుతోంది. ఈ ఏడాది కేంద్ర గణాంక కార్యాలయం (CSO) అంచనా వేసిన 6.5% జీడీపీ వృద్ధిరేటును అధిగమించి 6.75% వృద్ధిరేటు నమోదుకావచ్చని సర్వే పేర్కొంది. రాబోయే సంవత్సరంలో ఎగుమతులు, పెట్టుబడులు పెరగనున్నాయని భావించింది.

- ప్రస్తుత వృద్ధిపై జీఎస్టీ, పెద్దనోట్ల రద్దు ప్రభావం గణనీయంగా పడింది. 2014 – 15లో 7.5%, 2015 – 16లో 8%, 2016 – 17లో 7.1% స్థిర ధరల్లో GDP నమోదైనట్లు కేంద్ర గణాంక కార్యాలయం పేర్కొంది. అలాగే ప్రాతిపదిక ధరల్లో GVA 2014 – 15లో 7.2%, 2015 – 16లో 7.9%, 2016 – 17లో 6.6.% గా పేర్కొంది.
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ముడిచమురు ధరల కారణంగా జీడీపీపై 0.2 – 0.3%, ద్రవ్యోల్బణంపై 0.2 – 0.3% మేర ప్రభావం పడే అవకాశం ఉంది. అలాగే ఆర్థికవృద్ధి వేగంగా నమోదవడానికి కావలసిన ప్రైవేట్ పెట్టుబడులు, ఎగుమతులను మెరుగుపరచుకోవాలని సర్వే సూచించింది. రాష్ట్రాల నుంచి జరిగే విదేశీ ఎగుమతులను తొలిసారి సర్వేలో ప్రస్తావించడం ప్రధానాంశం. అయితే ప్రపంచ జీడీపీ వృద్ధిరేటుతో, చైనాతో పోల్చినప్పుడు మన జీడీపీ సానుకూలంగా ఉందని సర్వే పేర్కొంది. పెద్దనోట్ల రద్దు దరిమిలా వ్యక్తిగత ఆదాయ పన్ను చెల్లింపుదారుల సంఖ్యలో పెరుగుదల, జీఎస్టీ అమలు తర్వాత పరోక్ష పన్ను చెల్లింపుదార్ల పరిధి విస్తరించి మున్ముందు సానుకూల వృద్ధి నమోదవుతుందని సర్వే అభిప్రాయపడింది. దీంతో అత్యంత వేగంగా పురోగమిస్తున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ తన ప్రాభవాన్ని కొనసాగిస్తుందని సర్వే అంచనా వేసింది.

### దేశీయ విమానయాన విపణి

ప్రయాణికుల టికెట్ల విక్రయాలపరంగా ప్రపంచంలో మూడో అతిపెద్ద దేశీయ విమానయాన విపణిగా మన దేశం అవతరించింది. ఉడాన్ పథకం ప్రారంభించి, 2017, డిసెంబరులోగా 50 విమానాశ్రయాల అభివృద్ధికి రూ. 4,500 కోట్లు ఖర్చు చేశారు.

- సామాజిక భద్రతా పథకాల ప్రకారం సంఘటిత రంగంలోని ఉద్యోగుల సంఖ్య 6 కోట్లు, ప్రభుత్వ ఉద్యోగాల్లో 1.5 కోట్ల మందితో (రక్షణ బలగాలు మినహా) మొత్తం ఉద్యోగుల సంఖ్య 7.5 కోట్లుగా నమోదైంది. వ్యవసాయేతర రంగాల్లో ఉపాధి పొందుతున్న వారు 24 కోట్లు. దీని ప్రకారం సంఘటిత రంగంలో 31% వ్యవసాయేతర రంగంలో ఉన్నారు. పన్ను గణాంకాల ప్రకారం సంఘటిత రంగ ఉద్యోగులు 11.2 కోట్ల మంది. ప్రభుత్వ ఉద్యోగులతో కలిపి 12.7 కోట్లు. వ్యవసాయేతర రంగాల్లో 54% సంఘటిత వ్యవస్థలో పనిచేస్తున్నారు.
- దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 296 జిల్లాలు, 3,07,349 గ్రామాలు బహిరంగ మలవిసర్జన నుంచి బయటపడ్డాయి. 8 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు బహిరంగ మల విసర్జనరహిత (ODF) కేంద్రాలుగా గుర్తింపుపొందాయి.
- రహదారుల మంత్రిత్వ శాఖ రూ. 3.17 లక్షల కోట్ల వ్యయంతో ప్రాజెక్టులను చేపట్టింది. 2017 – 18లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద 4.6 కోట్ల కుటుంబాలకు ఉపాధి లభించగా, 177.8 కోట్ల పని దినాలను కల్పించారు.
- 30 మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులున్న తరగతి గదుల జాతీయ సగటు 25.7% తగ్గింది. ప్రాథమిక విద్యలో విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి జాతీయ సగటు 23 : 1.
- బిహార్, ఉత్తర్ ప్రదేశ్, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్‌లలో విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి 60 : 1.
- దేశంలో రానున్న 25 ఏళ్లలో మౌలిక వసతుల అభివృద్ధికి 4.5 ట్రిలియన్ డాలర్లు (రూ. 301 లక్షల కోట్లు) అవసరమని సర్వే అంచనా వేసింది.



R-27-3-18

www.eenadupratibha.net

- 2017లో రహదారుల పొడవు 57.17 లక్షల కి.మీ., వాహనాల సంఖ్య 22.90 కోట్లు. రహదారుల సాంద్రత చదరపు కి.మీ.కి 1.66 కి.మీ.
- దేశంలో మెట్రో రైలులైన్ పొడవు 425 కి.మీ.
- ఆహార వస్తువులపై ఇచ్చే సబ్సిడీ (రాయితీ) రూ. 1.45 లక్షల కోట్లు.
- ఎరువులపై ఇస్తున్న రాయితీ రూ. 70 వేల కోట్లు.
- వంట గ్యాస్, కిరోసిన్‌లకు రూ. 16,076 కోట్లు, రూ. 8,924 కోట్లు రాయితీగా కేటాయించారు.
- వాతావరణ మార్పులు రైతుల ఆదాయంపై దాదాపు 25% వరకు ప్రతికూల ప్రభావం చూపుతాయని ఆర్థిక సర్వే హెచ్చరించింది. సగటున ప్రతి రైతుకు 15 – 18 శాతం, వర్షాధార భూముల వారికి గరిష్ఠంగా 25 శాతం ఆదాయం తగ్గుతుందని సర్వే తెలిపింది.
- విద్యుత్, ఎరువుల రాయితీలకు బదులు ప్రత్యక్ష నగదు బదిలీని సర్వే సూచించింది.
- ప్రస్తుత ఆర్థిక సంవత్సర ప్రథమార్థంలో రైల్వేలు 55.81 కోట్ల టన్నుల సరకులను రవాణా చేయగలిగాయి.
- విద్య, ఆరోగ్యం లాంటి కీలక మౌలిక వసతులకు జీఎస్‌డీపీలో సామాజిక సేవల వాటా 6.9%కి పెరిగింది.
- 'బేటీ బచావో – బేటీ పఢావో' పథకాన్ని దేశంలో 640 జిల్లాలకు విస్తరిస్తారు.
- ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద కాలుష్యానికి వీల్లేని వంటగ్యాస్ కనెక్షన్లు 3.3 కోట్ల వరకు ఇస్తున్నారు.
- జాతీయ ఆరోగ్య విధానం – 2017 ప్రకారం 2020 నాటికి రాష్ట్రాలు తమ బడ్జెట్‌లో 8% కంటే ఎక్కువ నిధులు కేటాయించాలి.
- నాస్కాం అంచనా ప్రకారం ఐ.టి. పరిశ్రమ 8.1% వృద్ధితో 140 బిలియన్ డాలర్లు ఆర్జించగా, ఎగుమతుల్లో 7.6% వృద్ధి నమోదైంది. ఇన్‌ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ – ఐసీటీ వాటా 67%. మొత్తం ఎగుమతుల్లో విదేశాలకు జరిగే ఎగుమతుల్లో తెలంగాణ 5వ స్థానం సాధించగా, దేశీయ పర్యటకులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ 3వ స్థానంలో నిలిచింది.
- దేశంలో 18 హరిత విమానాశ్రయాల నిర్మాణానికి కేంద్రం అంగీకరించింది.
- సేవల వృద్ధిలో ఆంధ్రప్రదేశ్ 21వ స్థానంలో నిలవగా, చండీగఢ్, దిల్లీ తొలి రెండు స్థానాల్లో, తెలంగాణ ఆరో స్థానంలో ఉన్నాయి.
- ఎగుమతుల్లో మహారాష్ట్ర ప్రథమ స్థానంలో, తెలంగాణ 5వ స్థానంలో, ఆంధ్రప్రదేశ్ 9వ స్థానంలో ఉన్నాయి.
- మొత్తం సాగు భూమిలో నికర సాగునీటి సౌకర్యం ఉన్న భూమి ఆంధ్రప్రదేశ్‌లో 30%, తెలంగాణలో 20% ఉంది. దేశంలో ఆంధ్రప్రదేశ్ 7వ స్థానంలో, తెలంగాణ 10వ స్థానంలో ఉన్నాయి.
- దేశీయ పర్యటకులను ఆకర్షించడంలో తమిళనాడు, ఉత్తర్ ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక 1, 2, 3, 4, 5 స్థానాల్లో ఉన్నాయి.

## వివిధ రంగాల అభివృద్ధి – గణాంకాలు

### వ్యవసాయం, అనుబంధ రంగాలు

వ్యవసాయం, అనుబంధ రంగాల వాటా జీవీఏలో (GVA) ప్రాతిపదిక ధరలు (2011 – 12 స్థిర ధరల్లో) 2012 – 13, 13 – 14, 14 – 15, 15 – 16, 16 – 17 (PE), 17 – 18 (AE)లలో 18.2, 18.6, 18.0, 17.5, 17.4, 16.4 శాతాలుగా ఉన్నాయి. అలాగే ఆయా సంవత్సరాల్లో జీవీఏ వృద్ధిరేటు 2011 – 12 స్థిర ధరల్లో 1.5, 5.6, –0.2, 0.7, 4.9, 2.1 శాతాలుగా ఉంది.

- 2016 – 17లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 275.7 మిలియన్ టన్నులు ఉంది. 128 మిలియన్ల హెక్టార్లలో ఈ ఉత్పత్తిని సాధించారు. అయితే హెక్టారుకు సగటు ఉత్పాదకత 2153 కేజీలు (మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తి). హెక్టారుకు వరి సగటు ఉత్పాదకత 2550 కేజీలు. గోధుమ హెక్టారుకు సగటు ఉత్పాదకత 3216 కేజీలు. పప్పులు (Pulses) 779 కేజీలు. అలాగే నూనె గింజలు 1225 కేజీలు.

- యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే 2017 ప్రకారం గ్లోబల్ నికర పంట భూమి 179.8 మిలియన్ హెక్టార్లలో 9.6 శాతంతో భారతదేశం ప్రథమ స్థానంలో ఉంది.
- మొత్తం పంట భూమిలో 34.5% భూమికి నీటిపారుదల సౌకర్యం ఉంది.
- ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా 2017 డిసెంబరు నాటికి 116 లక్షల మంది రైతులకు రూ. 12,020 కోట్లు చెల్లించారు. గతంలో 'హరిత విప్లవం' చోటుచేసుకున్న రాష్ట్రాల్లో పంటల డైవర్సిఫికేషన్ పథకం ప్రారంభించారు.

## పారిశ్రామిక, కార్పొరేట్, అవస్థాపనా సౌకర్యాలు

పారిశ్రామిక రంగం జీవీఏలో (GVA) 31.2% వాటా అందిస్తోంది. పారిశ్రామికోత్పత్తి సూచిక (IIP) ప్రకారం 2011 – 12 ప్రాతిపదిక ధరల్లో 2014 – 15, 2015 – 16, 2016 – 17లలో పారిశ్రామిక రంగం వృద్ధిరేట్లు వరుసగా 4%, 3.3%, 4.6%గా ఉన్నాయి. ఇది 2017 – 18 (ఏప్రిల్ – నవంబరు)లో 3.2% ఉంది. అలాగే పారిశ్రామికోత్పత్తి సూచీలో 40% వెయిటేజ్ ఉన్న 8 కీలక (Core) రంగాలైన బొగ్గు, ముడిచమురు, సహజవాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్‌లు 2015 – 16, 2016 – 17, 2017 – 18 (ఏప్రిల్ – నవంబరు)లలో వరుసగా 3, 4.8, 3.9 శాతం వృద్ధిరేటు సాధించాయి.

- 2018 ప్రపంచ బ్యాంక్ డూయింగ్ బిజినెస్ నివేదికలో భారత్ 130వ స్థానం నుంచి 100వ స్థానానికి చేరింది.
- అంతర్జాతీయ రేటింగ్ సంస్థ 'మూడీస్ ఇన్వెస్టర్స్' భారత రేటింగ్‌ను Baa3 నుంచి Baa2కు పెంచింది.
- పారిశ్రామికోత్పత్తిలో సూక్ష్మ, చిన్న, మధ్యస్థాయి పరిశ్రమల వాటా (MSME) 32% ఉంది.
- 2015 – 16 NSSO 73 రౌండ్ సర్వే అంచనాల ప్రకారం 633.8 లక్షల వ్యవసాయేతర సూక్ష్మ, చిన్న, మధ్యస్థాయి (MSME) సంస్థలు వివిధ కార్యకలాపాల్లో 11.10 కోట్ల శ్రామికులకు ఉద్యోగితను కల్పిస్తున్నాయి.
- చైనాలో శ్రామికుల వేతనాల పెంపుదల వల్ల మన దేశానికి జౌళి రంగ ఎగుమతులకు మంచి అవకాశాలు లభించాయి. ఈ రంగంలో భారతదేశానికి బంగ్లాదేశ్, వియత్నాం, ఇథియోపియా పోటీదార్లుగా ఉన్నాయి.
- భారతదేశానికి 56.17 లక్షల కిలోమీటర్ల అతిపెద్ద రహదారి నెట్‌వర్క్ ఉంది. దీనిలో జాతీయ హైవేలు, ఎక్స్‌ప్రెస్ వేలు, రాష్ట్ర హైవేలు, జిల్లా ప్రధాన రోడ్లు, గ్రామీణ రోడ్లు ఉన్నాయి. 2017 సెప్టెంబరు నాటికి 1,15,530 కి.మీ. జాతీయ రహదారులు, 1,76,166 కి.మీ. రాష్ట్ర రహదారులు, 53,26,166 కిలోమీటర్ల ఇతర రహదార్లు ఉన్నాయి.
- 2016 నాటికి 56,17,812 కిలోమీటర్ల అన్ని రకాల రహదార్లపై 229 మిలియన్ల వాహనాలు పరిగెడుతున్నాయి.
- భారతదేశంలో ప్రతి చదరపు కిలోమీటరుకు 1.66 కి.మీ. రోడ్ల సాంద్రత ఉంది. అందుకే మన దేశం జపాన్, అమెరికా, చైనా, బ్రెజిల్, రష్యన్ ఫెడరేషన్ కంటే ముందంజలో నిలిచింది. అయితే మొత్తం రోడ్ల పొడవులో ఉపరితల రవాణా రోడ్ల పొడవు 61% మాత్రమే. ఇంగ్లండ్, కొరియా, రష్యా, చైనా ఈ విషయంలో మనకంటే మెరుగ్గా ఉన్నాయి.
- 2015 నాటికి మొత్తం రోడ్లలో 61% గ్రామీణ రోడ్లు, పట్టణ రోడ్లు 9%, రాష్ట్ర, హైవేలు 3%, జాతీయ హైవేలు 2% ఉన్నాయి. అలాగే ప్రాజెక్టు రోడ్లు 5%, పి.డబ్ల్యు.డి. రోడ్లు 20% ఉన్నాయి.
- 'భారతమాతా పరియోజన' కింద ప్రథమ దశలో 24,800 కోట్ల కిలోమీటర్ల రహదార్ల నిర్మాణానికి రూ. 5,35,000 కోట్లను కేటాయించారు. దీనికి అదనంగా 10,000 కిలోమీటర్ల రహదార్ల పనులను జత చేశారు. 'సాగర్‌మాతా పథకం' ద్వారా రాబోయే 20 సంవత్సరాల్లో 508 ప్రాజెక్టులకు రూ. 8 లక్షల కోట్లు ఖర్చు చేయబోతున్నారు.
- జాతీయ జల రవాణా విధానం కింద వారణాసి, హల్దియా మధ్య 1380 కిలోమీటర్ల జల రవాణాను, రూ. 5,369 కోట్లతో 'జలమార్గ్ వికాస్ ప్రాజెక్టు'ను చేపడుతున్నారు. జాతీయ జల రవాణా విధానం కింద 106 అదనపు ఇన్‌లాండ్ జల రవాణాను జాతీయ జల రవాణా పరిధిలోకి తీసుకువచ్చారు.
- గత సంవత్సరం కంటే 16% వృద్ధితో (2017 ఏప్రిల్ – సెప్టెంబరు మధ్య) 57.5 మిలియన్ల దేశీయ విమాన ప్రయాణికులు ప్రయాణించినట్లు ప్రకటించారు.
- డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో భాగంగా 'భారత్ నెట్', 'డిజిటల్ ఇండియా' పథకాలను ముందుకు తీసుకెళుతున్నారు.

**సౌభాగ్య పథకం**

2017, నవంబరు 30 నాటికి 3,30,861 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగింది. 2015 నాటికి విద్యుత్ సౌకర్యంలేని 18,542 గ్రామాలను గుర్తించి, వాటిలో 15,183 గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించారు. మిగిలిన 2,217 గ్రామాలకు 2018 మే నాటికి విద్యుత్ సౌకర్యం కల్పిస్తారు. 1052 గ్రామాలు విద్యుత్ సదుపాయానికి అనువుగా ఉన్నట్లు గుర్తించారు.

- ✪ 2017, సెప్టెంబరు 25న ప్రారంభించిన 'సౌభాగ్య పథకం' గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అన్ని కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడానికి ఉద్దేశించింది.
- ✪ 18.1 కోట్ల గ్రామీణ కుటుంబాల్లో 14.2 కోట్ల కుటుంబాలకు (78 శాతం) విద్యుత్ సౌకర్యం కల్పించారు.
- ✪ కేరళ, తమిళనాడు, గోవా, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, పంజాబ్‌లో 100 శాతం విద్యుత్ సౌకర్యం కల్పించగా, బిహార్, ఝార్ఖండ్, నాగాలాండ్‌లో 50% లోపు విద్యుత్ సౌకర్యం కల్పించారు.
- ✪ ఆసియాలో చైనా తర్వాత చమురు రిఫైనరీలో భారతదేశం 2వ స్థానంలో రిఫైనరీ హబ్‌గా మారింది.
- ✪ నేషనల్ గ్యాస్ గ్రిడ్ కింద 15,000 కిలోమీటర్ల అదనపు గ్యాస్ పైప్‌లైన్‌ను వేస్తున్నారు. తూర్పు ప్రాంతంలోని 'ప్రధానమంత్రి ఉర్జ గంగా యోజన' దీనిలో భాగమే.
- ✪ 2016 – 17లో 'ప్రధానమంత్రి ఉజ్వల యోజన' తోపాటు 3.25 కోట్ల ఎల్పీజీ కనెక్షన్లు ఇచ్చారు. సాంఘిక – ఆర్థిక కుల గణన – 2011లో నమోదుకాని వారి కోసం 'ఉజ్వల ప్లస్' పథకం కింద ఎల్పీజీ సౌకర్యం కల్పిస్తున్నారు.

**రచయిత: దాడి నారాయణరావు**

www.eenadupratibha.net